ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం, జూన్ 27, 2026

## ఖాద్రిభాగ్‌లో కొత్త సిసి రోడ్డు పనులు..

# ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** గోల్నాక డివిజన్ ఖాద్రిభాగ్ లోని కిషోర్ కుంజ్ స్కూల్ కడ రూ.17 లక్షల ఖర్చుతో కొత్త సిసి రోడ్డు పనులను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కొబ్బరికాయ కొట్టి పైలం జేసింండ్రు. ఈ ముచ్చటల జలమండలి డిజిఎం కృష్ణతో పాటు గండికోట జనార్ధన్, సురేష్ గౌడ్, ఆర్కే బాబు, పి.అంజయ్య చారి, మల్లేష్ గౌడ్, ఉదయ్ కుమార్, గోపాల్ రెడ్డి, మహేష్ యాదవ్, రాజు యాదవ్, బుచ్చిరెడ్డి, నర్సింగ్ యాదవ్, పి.సంతోష్, వెంకులు ఇంకా బస్తీ జనాలు గట్టిగనే పాల్గొన్నారు.





హైదరాబాద్‌లో రోడ్డుకు తన పేరు.. స్పందించిన ట్రంప్ 2



వాట్సాప్ గ్రూప్ నుంచి తీసేశారని పోలీస్ కేసు.. హైదరాబాద్‌లో వింత ఫిర్యాదు! 2



సీషెల్స్ పర్యటనలో ప్రత్యేక అతిథిని కలవనున్న ప్రధాని మోదీ 2




ఏందిరయ్యా ఇది.. టాయిలెట్ కూసొని, యూరినల్ కుండీల గ్లాస్ల జ్యూసా? ఛీఛీ పాడగానూ! 3

# ఓటర్ ఐడీ ఉందా?

# అయితే ఇంక పరేషాన్ బంద్!

- ఆఫ్‌లైన్ రంది వద్దు..
- ఆన్‌లైన్‌లోనే ముద్దు!
- ఇంటికాన్నే కూసోని... ఒక్క క్లిక్‌తో 'సర్' ప్రాసెస్ ఖతం చెయ్..
- బీఎల్వోలు వచ్చేదాకా ఆగాల్సిన పనేలేదు..
- ఆన్‌లైన్‌లోనే అంతా ఈజీ..!...




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** తెలంగాణ ఓటర్ల జాబితాను సరిచేసేందుకు ముచ్చటగా 'ప్రత్యేక సమగ్ర సవరణ' సర్వే మొదలైంది. వచ్చే జులై 24 తారీఖు వరకు ఈ సర్వే నడుస్తది. ఈ ముచ్చట అందరికీ తెలుసు. దీనికోసం మన బూత్ లెవల్ ఆఫీసర్లు ఎండనక, వాననక ఇంటింటికీ తిరిగి 'ఎన్యూమరేషన్ ఫారాలు' ఇస్తు న్నారు. అయితే, వాళ్లు వచ్చేదాకా ఎదురు చూడకుండా.. ఇంట్లనే కూసోని మన మొబైల్‌తోటి ఆన్‌లైన్‌ల ఈ ఫారం ఎట్లా నింపాలో చాలామందికి తెల్వదు. అదెట్లా చేయాలో ఇప్పుడు సింపుల్‌గా తెలుసుకుందాం!

### ఆఫ్‌లైన్ రంది వద్దు.. ఆన్‌లైన్‌లోనే ముద్దు!

సాధారణంగా బీఎల్‌ఓలు రోజుకు 50 ఇళ్లకు తిరిగి ఈ ఫారాలు ఇస్తారు. ఆ ఫారాలు మనకు తెలుగులనే ఉంటాయి కాబట్టి ఎవరైనా ఈజీగా నింపేయొచ్చు. నింపిన రెండు మూడు రోజుల తర్వాత బీఎల్‌ఓలు మళ్లీ వచ్చి వాటిని తీసుకుంటారు. ఒకవేళ బీఎల్‌ఓలు తీసుకోకపోతే ఈసీ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు కూడా చేయవచ్చు. కానీ, ఉద్యోగాలు, పనుల బిజీల ఉండి బీఎల్‌ఓలు వచ్చినప్పుడు ఇంట్లో లేనివాళ్లకు ఆన్‌లైన్ ప్రాసెస్ ఒక పెద్ద వరం. మొబైల్ నెంబర్, ఓటీపీ ఉంటే చాలు.. నిమిషాల్లో పని అయిపోతుంది. అంబర్‌పేట లాంటి ఒక్క నియోజకవర్గంలోనే దాదాపు 2,65,000 మంది ఓటర్లు ఉన్నారు. వీళ్లంతా ఆన్‌లైన్ బాట పడితే ఆఫీసర్లకూ తిప్పలు తప్పుతాయి, మనకూ టైం కలిసిసొస్తది!

### ఇగో.. ఆన్‌లైన్‌లో ఫారం నింపేది ఇట్లా..!

ఆన్‌లైన్ ల ఫారం నింపడం పెద్ద బ్రహ్మ విద్యేమీ కాదు. ఇగో ఈ కింది స్టెప్స్ ఫాలో అయితే చిటికెలో పని ఖతమైపోద్ది..వెబ్‌సైట్ ఓపెన్ చేయుర్రి.. ఫస్ట్ మీ మొబైల్ లేదా కంప్యూటర్ల voters.eci.gov.in వెబ్‌సైట్‌పై క్లిక్ చేయాలి... లాగిన్ అవ్వుర్రి: అక్కడ మీ మొబైల్ నంబర్ ఎంటర్ చేయగానే ఒక ఓటీపీ వస్తుంది. దాన్ని కొట్టి లాగిన్ అవ్వాలి...వివరాలు చెక్ చేసుకోర్రి: మీ పేరు, ఓటర్ ఐడీ నంబర్, మిగిలిన వివరాలన్నీ కరెక్టుగా ఉన్నాయా లేదా చూసుకోవాలి... ఫారం నింపాలి: ఇప్పుడు ఓటర్ ఫారంలో అడిగిన వివరాలన్నీ కరెక్టుగా నమోదు చేయాలి...మళ్లీ ఒకసారి చూస్కోరి: వివరాలన్నీ నింపినంక.. ఏమైనా తప్పులు దొర్లయేమో మళ్లీ ఒకసారి చెక్ చేసుకోవాలి...ఈ-సంతకం: అంతా ఓకే అనుకుంటే 'ఈ-సంతకం' పూర్తి చేయాలి. చివరగా మొబైల్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి ఫారం సబ్‌మిట్ చేయాలి.

రసీదు భద్రం: ఫారం సబ్‌మిట్ కాగానే వచ్చే రసీదు ఫోన్‌లో సేవ్ చేసుకుని, మీ ఏరియా బీఎల్‌ఓకు అందిస్తే సరిపోతుంది.

అయితే... ఆఫ్‌లైన్‌లో ఫారం నింపినా, ఆన్‌లైన్‌లో నింపినా.. ఏ ఒక్క పద్ధతిలో చేసినా సరిపోతుంది. జులై 24లోపే ఈ పని పూర్తి చేయాలని అధికారులు చెబుతున్నారు.

కాబట్టి ఆలస్యం చేయకుండా మీ ఓటర్ ఐడీ వివరాలను ఇప్పుడే సరిచేసుకోండి!



# 'సర్' ఆగే ప్రసక్తే లేదు..

### దొంగ ఓట్లను ఏరిపారేస్తాం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:** ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం లీడర్లు కావాలనే తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గట్టిగానే తగులుకున్నడు. దొంగ ఓట్లు, డూప్లికెట్ ఓట్లను తీసేసి ఓటర్ లిస్టును క్లీన్ చేయడానికే ఈసీ ఈ పని ప్రారంభించిందని, ఎవరు ఎంత గుండెలు బాదుకున్నా ఈ ప్రాసెస్ ఆగదని చెప్పారు.

ఎలక్షన్ కమీషన్ మీద బురదజల్లాలని చూసిన రాహుల్ గాంధీ, దేశం ముందు ఎట్ల నవ్వుల పాలైందో అందరూ చూసింండ్రు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఎప్పుడూ జరిగేదే, దీన్ని పట్టుకుని రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. రాష్ట్ర ప్రభుత్వం రూల్స్ బ్రేక్ చేస్తూ.. బీఎల్‌ఓల చేత 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ చేస్తోందని, తాము ఫొటోలతో సహా ఈసీకి కంప్లైంట్ ఇచ్చినట్లు చెప్పారు. లండన్‌కు పోయి బారిష్టర్ చదివిన అసదుద్దీన్ ఓవైసీ.. రాజ్యాంగం గురించి అబద్ధాలు చెప్పాలో నేర్చుకొచ్చారు.

'సర్' ప్రాసెస్ సక్కగా జరిగితే తమ పప్పులు ఉడకవనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఓవైసీ ఇట్లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జనాలంతా కూడా స్వచ్ఛందంగా ఈ ప్రక్రియలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నల్ల పోచమ్మ గుళ్లో

# ప్రత్యేక పూజలు..

### మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని విటల్వాడీల ఉన్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం 19వ వార్షికోత్సవం ఇయ్యాల ఘనంగా జరిగింది. ఈ పండుగ సందర్భంగా గుళ్ళో చేసిన ప్రత్యేక పూజల హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొని, అమ్మవారిని



దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాలకు విట్టల్ వాడి బస్తీ జనాలు, ఆడబిడ్డలు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## టెంపుల్ మేనేజ్‌మెంట్‌లో కొత్త కోర్సు.. బద్రుకా, కంచి వర్సిటీల దోస్తీ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** టెంపుల్ మేనేజ్‌మెంట్‌లో స్పెషల్ సర్టిఫికెట్ కోర్సును తెచ్చేందుకు బద్రుకా ఎడ్యుకేషనల్ సొసైటీ, కంచిలోని శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయంని కలిపింది. కంచి కామకోటి పీఠాధిపతి పూజ్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం మొదలైంది. దీనికి సంబంధించిన ఒప్పంద పత్రాలను బద్రుకా సంస్థ సెక్రటరీ కిషన్జీ బద్రుకా, వర్సిటీ వీసీ ఆచార్య జి. శ్రీనివాసు మార్చుకున్నారు. గుళ్లల్లో శిక్షణను పాటిస్తూ, మేనేజ్‌మెంట్ పనులను చక్కబెట్టే వాలంటీర్లను తయారు చేయడమే ఈ కోర్సు అసలు లక్ష్యం కాగా...ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు రాజశేఖర్ రెడ్డి, వెంకట్రామన్,



ఆధ్యాత్మిక శాస్త్రవేత్త వి.సి.ఆర్. మూర్తి, సీఎంఓ పూర్ణచంద్ర మూర్తి ప్రస్తుతం ఉన్నారు. మున్ముందు స్టూడెంట్స్, టీచర్ల కోసం మరిన్ని కొత్త ప్రోగ్రామ్స్ కూడా తెస్తామని ఈ రెండు సంస్థలు ముచ్చటపడ్డాయి.

# ఓటు పోకుండా చూస్కోండి

### ఇంటింటికి తిరిగి ఫారాలు పంచిన ఈఆర్వో మారుతి దివాకర్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** ఎస్ఐఆర్ ప్రాసెస్‌లో భాగంగా పోలింగ్ బూత్ నంబర్ 40 పరిధిలోని సర్కిల్ 42 డీఎంసీ, ఈఆర్వో మారుతి దివాకర్ బి.ఎల్.ఓ ఆఫీసర్ నాగరాణితోటి కలిసి ఇండ్ల పొంటి తిరిగారు.

2025 ఓటర్ లిస్టులో ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్యుమరేషన్ ఫామ్స్ పంచుకుంటూ అవగాహన కల్పించిన్రు. 2025 ఓటర్ లిస్టులో పేరున్న ప్రతి ఒక్కరికి ఈ ఎన్యుమరేషన్ ఫామ్ ఇస్తారు. దీన్ని 2002 ఓటర్ లిస్టుతోటి మ్యాపింగ్



చేసుకుని, పూరించిన ఫామ్‌ను వెంటనే బిఎల్‌ఓ ఆఫీసర్‌కు ఇయ్యాలె. ఒకవేళ ఇయ్యకపోతే మాత్రం ఓటు హక్కు పోయే ప్రమాదం ఉంది.

ఇట్లా ఓటు పోవద్దనుకునేటోళ్లు ముందే అలర్ట్ అయి, తమ ఓటును కాపాడుకునే పనిలో ముందుండాలని ఆఫీసర్లు కోరిన్రు. ఒక్క జెన్యూన్ ఓటరు పేరు కూడా లిస్టులకెళ్లి పోకుండా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నరు. ఈ కార్యక్రమంలో బీజేపీ బిఎల్ఏలు ఏడెల్లి అజయ్ కుమార్, సుజాత, బిఎల్‌ఓ సూపర్‌వైజర్ అశోక్ తోని పాటు ఓటర్లు రాఘవేందర్ రెడ్డి, శ్రవన్, రాజు, రంగమ్మ పాల్గొన్నారు.



## ఉద్యమ జర్నలిస్టులకు

# టీజేఏసీ గట్టి సన్మానం..

### ఉద్యమకారులుగా గుర్తించాల్సిందే' అని డిమాండ్..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 27:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి, కలం పట్టి కొట్లాడిన అంబర్‌పేట నియోజకవర్గ జర్నలిస్టులను ఇయ్యాల గోల్నాక అశోక ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. తెలంగాణ సాధన కోసం జర్నలిస్టులు చేసిన సేవలను యాది చేసుకుంటూ ఈ ప్రోగ్రామ్ పెట్టిన్రు. ఈ సన్మాన వేడుకకు టీజీవో గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎం. బి. కృష్ణ యాదవ్, తస్వీర్ సుల్తానా, 1969 నాటి పాత ఉద్యమ లీడర్ ఉప్పు సుధాకర్, టీయూఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకన్న, అంబర్‌పేట నియోజకవర్గ తెలంగాణ జేఏసీ కన్వీనర్ గుడిసె రూబీ స్టీవెన్ సన్ హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర సామాన్యమైంది కాదని, కవర్ల కోసం ఆశించ కుండా, తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి వార్తలు రాసి జనాన్ని జాగృతం చేసారని అన్నారు. అందుకే, ఉద్యమంలో యాక్టివ్‌గా ఉన్న జర్నలిస్టులందరినీ తెలంగాణ ఉద్యమకారులుగా తెలంగాణ సర్కార్ అధికారికంగా గుర్తించి, ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని గట్టిగా డిమాండ్ చేసారు.


ఈ సన్మానం అందుకున్న వారిలో పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు వి.శ్రీకాంత్, శశిధర్ శిల్పి, వంజరి రవీందర్, శివతో పాటు నియోజకవర్గ జర్నలిస్టులు గట్టిగనే హాజరై ప్రోగ్రామ్‌ను సక్సెస్ చేసిన్రు

# మల్లేష్ గౌడ్ కూతురి పెళ్లి..

### కొత్త జంటను ఆశీర్వదించిన మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 27:** గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ మల్లేష్ గౌడ్ గారి కూతురి పెళ్లి ఈరోజు అంబర్‌పేటలోని మహారాణా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు గోల్నాక మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. పెళ్లి పీటల మీద ఉన్న కొత్త వధూవరులను కలిసి, అక్షింతలు వేసి నిండు నూరేళ్లు సల్లగ ఉండాలని మనసారా ఆశీర్వదించారు. ఈ పెళ్లికి బస్తీ జనాలతో పాటు పార్టీ ముఖ్య నాయకులు కూడా మంచిగానే తరలివచ్చిన్రు.



# హన్మంతన్న జర సుస్తయిండంట..

### దవాఖానాలో ఉన్నడంట!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 27:** కాంగ్రెస్ సీనియర్ లీడర్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హన్మంతన్న నిన్న శుక్రవారం సాయంత్రం సడన్‌గా అస్వస్థతకు గురయ్యారు. గత కొన్ని రోజుల సంది ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా.. నిన్న సాయంత్రం కొంచెం నలతగా కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఖైరతాబాద్‌లోని ఏషియన్ ఇని తాజా ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్‌కు తీసుకపోయారు. అక్కడ డాక్టర్లు ఆయనకు ట్రీట్‌మెంట్ స్టార్ట్



చేసారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మంచిగానే ఉన్నట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం 78 ఏళ్ల వయసున్న వీహెచ్ . గతంలో ఇదే కిడ్నీ సమస్యతోటి హాస్పిటల్‌లో జాయిన్ అయి ట్రీట్‌మెంట్ తీసుకున్నారు. వయసు పైబడినా, కిడ్నీ సమస్య ఉన్నా ఆయన మాత్రం రాజకీయాల్లో ఎప్పుడూ యాక్టీవ్‌గానే తిరుగుతుంటారు. ఆయనకు బాలేదనే ముచ్చట తెల్వగానే చాలా మంది కాంగ్రెస్ లీడర్లు, అనుచరులు ఆయన ఫ్యామిలీ మెంబర్స్‌కు ఫోన్లు జేసి, ఆరోగ్యం ఎట్లుందో అడిగి తెలుసుకుంటున్నారు. ఆయన జల్దీ కోలుకోవాలని కోరుకుంటున్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# హైదరాబాద్‌లో రోడ్డుకు తన పేరు.. స్పందించిన ట్రంప్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:** తెలంగాణ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అమెరికా 250 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఐటీ హబ్ గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న అమెరికా కాన్సులేట్ ప్రధాన రహదారికి 'డోనాల్డ్ ట్రంప్ ఎవెన్యూ'గా అధికారికంగా నామకరణం చేశారు. ఈ నెల 23న రాత్రి జరిగిన 'ఫ్రీడమ్ 250' గాలా రిసెప్షన్ వేడుకలలో.. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, భారతదేశంలో యూఎస్ అంబాసిడర్ సెర్గియో గోర్ సంయుక్తంగా ఈ నూతన నామకరణ అధికారిక ఫలకాన్ని ఆవిష్కరించారు. కాగా రోడ్డుకు తన పెరు పెట్టడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. హైదరాబాద్‌లో ఒక ప్రముఖ మౌలిక సదుపాయాల రోడ్డు మార్గానికి అధికారికంగా తన పేరు పెడుతూ 'డోనాల్డ్ ట్రంప్ ఎవెన్యూ'ను ఆవిష్కరించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. దీనిని తనకు దక్కిన ఒక "అపూర్వమైన గౌరవం" గా ట్రంప్ అభివర్ణించారు.

## రేవంత్ రెడ్డి ఫ్యూచర్‌కే దిక్కు లేదు..

### ఇంచు భూమన్నా వెనక్కి ఇచ్చిర్రా : కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:**

ఫార్మాసిటీ రద్దు.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క కోదండరెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి.. వీరందరూ చెప్పిన మాటేంది.. ఫార్మాసిటీని రద్దు చేసి ఆ భూములను తిరిగి రైతులకు ఇచ్చేస్తాం. కానీ ఇవ్వాలేం డ్రామాలాడుతున్నారు ఆ రైతులందరికీ ఇప్పుడు భూములు వెనక్కి ఏం ఇయ్యిరట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్మాసిటీ భూములను పేదలకు తిరిగిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చిండు. ఇప్పుడు



గజం కాదు.. ఇంచు భూమన్నా వెనక్కి ఇచ్చిర్రా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పుడేం చేస్తున్నరు మొత్తం రియల్ ఎస్టేట్ దందా.. ముఖ్యమంత్రి, ఆయన బంధువులు, కాంగ్రెస్ నాయకులు, చిన్నోడు, పెద్దోడు అందరూ ఇయ్యాళ ఒకటే ఎట్లా భూములు గుంజుకోవాలనే పనిలో ఉన్నరు. 14 వేల ఎకరాలు కాదట.. ఇప్పుడు 30 వేల ఎకరాలట. ఇదివరకేమో బిల్డప్ ఇచ్చి భూములు వెనక్కి ఇస్తమని చెప్పి ఫార్మాసిటీని రద్దు చేస్తమని చెప్పి నేడు ఫ్యూచర్ సిటీ అని పొంకనాలు కొడుతున్నడు.

## వాట్సాప్ గ్రూప్ నుంచి తీసేశారని పోలీస్ కేసు..

### హైదరాబాద్‌లో వింత ఫిర్యాదు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:**

సోషల్ మీడియా వాడకం పెరిగాక పోలీసులకు సరికొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. నేరాలు, ఘోరాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చే పోలీస్ స్టేషన్లలో కొన్నిసార్లు వింత ఫిర్యాదులు సైతం నమోదవుతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఇలాంటి విచిత్రమైన ఘటనే చోటుచేసుకుంది. తనను వాట్సాప్ గ్రూప్ నుంచి తొలగించారని, మళ్లీ అందులో చేర్పించాలంటూ ఓ మహిళ ఏకంగా పోలీసులనే ఆశ్రయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 పరిధిలోని ఎన్‌బీటీ నగర్ నివాసితుల కోసం స్థానికంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు.

కాలనీలోని పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సమస్యలపై చర్చించుకోవడానికి, పరిష్కార మార్గాలు కనుగొనడానికి ఈ గ్రూప్‌ను వేదికగా చేసుకున్నారు. అయితే, కొద్దికాలంగా కొందరు



సభ్యులు గ్రూప్ అసలు ఉద్దేశాన్ని పక్కనపెట్టి రాజకీయ పార్టీలకు సంబంధించిన సందేశాలు, వీడియోలు, ఫొటోలు విపరీతంగా పోస్ట్ చేయడం ప్రారంభించారు.

## సీషెల్స్ పర్యటనలో ప్రత్యేక అతిథిని కలవనున్న ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** ప్రధాని నరేంద్ర మోదీ తన విదేశీ పర్యటనలో భాగంగా హిందూ మహాసముద్రంలోని ద్వీప దేశమైన సీషెల్స్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఒక అరుదైన, ఆసక్తికరమైన ఘట్టంలో పాలుపంచుకోబోతున్నారు. ప్రపంచంలోనే అత్యంత వయసున్న భూచర జీవిగా గిన్నిస్ రికార్డుల్లోకెక్కిన 'జోనాథన్' అనే తాబేలును ప్రధాని కలవనున్నారు. సీషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా ఆ దేశం నుంచి అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ పర్యటన చేపట్టారు. భారత్, సీషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తవుతున్న శుభ తరుణంలో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని జరుగుతున్న వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడమే కాకుండా సీషెల్స్ నాయకత్వంతో ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారు. సముద్ర భద్రత, నీలి ఆర్థిక వ్యవస్థ (బ్లూ ఎకానమీ), వాతావరణ మార్పుల నిరోధకత, సామర్థ్యాల పెంపు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై ఈ చర్చలు ప్రధానంగా దృష్టి సారిస్తాయి.



## ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజులు..

### ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి.. విడతల వారిగా లబ్ధిదారులకు అందిస్తోంది. తాజాగా.. ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ సైజుపై ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఇళ్ల స్లాబ్ సైజు 500 నుంచి 750 అడుగులు మాత్రమే ఉండాలని పేర్కొంటూ గృహ నిర్మాణశాఖ కార్యదర్శి వీ.పీ.గౌతమ్ జీఓ విడుదల చేశారు. స్లాబ్ ముందువైపు మూడు అడుగులు, మిగతావైపు ఒక అడుగు మాత్రమే ఉండాలని జీఓలో



స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి లబ్ధిదారులపై అదనపు ఖర్చు భారం పడకూడదనే ఉద్దేశంతోనే ఈ విస్తీర్ణ పరిమితులను విధించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ వివరించింది. స్లాబ్ సైజులు పెంచడం వల్ల ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షల ఆర్థిక సహాయం కంటే అదనపు ఆర్థిక భారం పడుతోందని హౌసింగ్ కార్పొరేషన్ అభిప్రాయపడింది. స్లాబ్ విస్తీర్ణం పెరగడం వల్ల లబ్ధిదారులకు ఖర్చు పెరుగుతున్నట్లు గుర్తించిన హౌసింగ్ కార్పొరేషన్.. ఈ నిర్ణయం తీసుకుంది. ఇళ్లకు నీడ అవసరమైతే అన్ని వైపులా స్లాబ్ పొడిగించే బదులు తలుపులు, కిటికీలపై సన్‌షెడ్లు (చజ్జాలు) ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది.



## సీఎం ,డిప్యూటీ సీఎం స్పోర్ట్స్ మినిస్టర్ల చిత్రపటాలకు స్పోర్ట్స్ ఉద్యోగుల పాలాభిషేకం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగుల సంక్షేమాన్ని ఉద్యోగుల భద్రతకు భరోసా ఇస్తూ ఉచిత ప్రమాద బీమా రక్షణను కల్పించడం పట్ల తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఒక రూపాయి అదనపు భారం లేకుండా ఉచిత ప్రమాద బీమా రక్షణ కల్పించడం పట్ల వారు సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఎల్బీ స్టేడియం లో జరిగిన ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ఉద్యోగులు , సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కాలేరు సురేష్ మాట్లాడుతూ, ఉచిత ప్రమాద బీమా వల్ల ఉద్యోగుల కుటుంబాలకు మనో ధైర్యాన్ని ఇస్తుందని ఈ పథకం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వర్తింపజేయడం వల్ల ఎందరో చిన్న ఉద్యోగులు వారి కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.ఎన్నో ఏళ్ల నుంచి వివిధ శాఖల్లో పని చేస్తూ రెగ్యులర్ కు నోచుకోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని హెల్త్ ఇన్సూరెన్స్ పథకం వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




## ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయి: హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:** కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్ జరిపిన రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో సీఎంలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురు మాత్రమే కూర్చుని ఏం చర్చించారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఆంధ్రప్రదేశ్‌లో గుండ్రేవుల ప్రాజెక్టులు ముందుకు వెళుతుంటే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'చారిత్రక ఒప్పందం' అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## మోడీ ప్రభుత్వంపై సోనియా గాంధీ తీవ్ర విమర్శలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ మండిపడ్డారు. గాజాపై ఇజ్రాయెల్ జరిపిన మారణహోమంపై మోదీ ప్రభుత్వ మౌనం, నిష్క్రియాత్మకత నైతికంగా ఖండించదగినవని ఆరోపించారు.



పాలస్తీనా, ఇరాన్, పశ్చిమాసియాలోని మిత్రదేశాలకు, అలాగే ప్రపంచ ప్రజాభిప్రాయానికి కూడా భారత్ దూరమైందని తెలిపారు. అదే సమయంలో పశ్చిమాసియా యుద్ధాన్ని ఆపేందుకు పాకిస్థాన్‌కు మధ్యవర్తి స్థానాన్ని ఆక్రమించుకోవడానికి మోదీ సర్కార్ అనుమతించిందని ఆరోపించారు. ఓ జాతీయ వార్తాపత్రికకు సోనియా గాంధీ వ్యాసం రాశారు. అందులో పాలస్తీనా, గాజా అంశాలపై మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరోవైపు, సోనియా రాసిన వ్యాసాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమర్థించారు.

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు: అమిత్ షా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు.గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు.





## వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్.. రూబియో కీలక ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ-ట్రంప్‌ల మధ్య అద్భుతమైన అనుబంధం ఉందని గుర్తుచేశారు. ఇరు దేశాల సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని చెప్పారు.ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి ట్రంప్ పర్యటన ఏర్పాట్లను ఖరారు చేసే అవకాశం ఉందని రూబియో వెల్లడిడించారు.

వాషింగ్టన్‌లో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్ అమెరికాకు అత్యంత సన్నిహిత భాగస్వామి, మిత్రదేశమని పేర్కొన్నారు. ట్రంప్ తన తొలి హయాంలో 2020 ఫిబ్రవరిలో భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే.

ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా మోదీ, ట్రంప్ సమావేశ మయ్యారని రూబియో గుర్తు చేశారు. ఇద్దరు నేతల మధ్య ఉన్న వ్యక్తిగత అనుబంధం దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తోందని చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కూడా తుది దశకు చేరుకుందని వెల్లడించారు. చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు.

ఒప్పందం పూర్తి కావడానికి ఇంకొన్ని అడుగుల దూరంలోనే ఉన్నామని తెలిపారు.

## సీషెల్స్ మా క్లోజ్ ఫ్రెండ్- విలువైన సముద్ర భాగస్వామి: ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** సీషెల్స్ పర్యటనకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘనస్వాగతం లభించింది. సీషెల్స్



అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ దేశ అధ్యక్షుడు హెర్మినియా ప్రధానికి స్వాగతం పలికారు. అధికారిక గౌరవ వందనం కూడా స్వీకరించారు. 3రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, సీషెల్స్ అధ్యక్షుడు హెర్మినియాతో ద్వైపాక్షిక చర్చలు జరపటంతోపాటు జాతీయ దినోత్సవాల్లో గౌరవ అతిథిగా పాల్గొంటారు. సముద్ర భద్రత, రక్షణ, ఆరోగ్యం, విద్య, వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు దృష్టి సారించనున్నారు. ప్రధాని మోదీ సీషెల్స్ జాతీయ అసెంబ్లీలో ప్రసంగించడమే కాకుండా ప్రవాస భారతీయులతో ముచ్చటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన భారత్-సీషెల్స్ మధ్య 1976 నుంచి ఉన్న దశాబ్దాల నాటి స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీషెల్స్ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.అటు సీషెల్స్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన తర్వాత ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## స్టాలిన్‌కు భారీ షాక్.. 9 ఏళ్ల తర్వాత డీఎంకే కూటమికి వైకో గుడ్‌బై



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** తమిళనాడులో రాజకీయాల్లో కీలక పరిణామం ఎదురైంది. మాజీ సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తొమ్మిదేళ్లుగా డీఎంకే కూటమిలో భాగస్వామిగా ఉన్న వైకో నేతృత్వంలోని ఎండీఎంకే, తాము కూటమి నుంచి బయటకు వెళ్తున్నట్లు ప్రకటించింది. పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. డీఎంకేలో కొనసాగడం సాధ్యం కావడం లేదని, తమ పార్టీని బలహీనపరిచే కుట్ర చేస్తోందని ఎండీఎంకే ఆరోపించింది. ఇదే కాకుండా, అన్నాడీఎంకే అధికారంలోకి వచ్చేలా రహస్య ప్రణాళిక అమలు చేస్తున్న పరిస్థితుల్లో డీఎంకేతో కొనసాగలేమని చెప్పింది.ఇదిలా ఉంటే, తమిళనాడులో అధికారంలో ఉన్న సీఎం విజయ్‌కు చెందిన టీవీకే పార్టీతో జత కడుతున్నట్లు ఎండీఎంకే చెప్పలేదు. కానీ ఇటీవల, ఫ్లోర్ టెస్ట్ సందర్భంలో ఎండీఎంకే పార్టీ సభ్యులు గైర్హాజరయ్యారు. దీనిని బట్టి చూస్తే పరోక్షంగా టీవీకేకు సపోర్ట్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల సీఎం విజయ్‌తో వైకో, ఆయన కుమారుడు దురై వైకో భేటీ అవ్వడం కూడా చర్చనీయాంశంగా మారింది. ఎండీఎంకే అధినేత వైకో ఒకప్పుడు తమిళనాడు మాజీ సీఎం కరుణానిధికి అత్యంత సన్నిహితుడు. 1993లో డీఎంకే నుంచి బహిష్కరణకు గురైన తర్వాత, పలుమార్లు డీఎంకేతో పొత్తు కలుస్తూ, విడిపోతూ ఉన్నాడు. ఇప్పుడు మరోసారి డీఎంకేతో స్నేహానికి గుడ్ బై చెప్పారు.



## ఆ ప్రచారం నమ్మొద్దు..

### ఆర్టీసీ హామీలపై మంత్రి పొన్నం కీలక ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 27:**

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ మేరకు కార్మిక సంఘాల డిమాండ్లు, ఆర్టీసీ విలీన ప్రక్రియపై మంత్రి ఇవాళ ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# టేబుల్ మీద కాళ్లు పెట్టి మరీ .. పోలీసమ్మ తాటతీసిన అధికారులు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** రాజస్థాన్‌ల దుంగార్‌పూర్ జిల్లా బిచ్చివార పోలీస్ స్టేషన్‌లో ఒక ముసలాయన తాత ఏదో ఫిర్యాదు ఇద్దామని పోలీస్ స్టేషన్‌కు వచ్చిండు.అక్కడ డ్యూటీలో ఉన్న ఒక మహిళా కానిస్టేబుల్.. పాపం ఆ ముసలి వయస్సు కూడా ఇజ్జత్ ఇయ్యకుండా, తాత ముందటనే టేబుల్ మీద రెండు కాళ్లు పెట్టి ఎలకలగడ్డ లెక్క ఫోజు కొడుతూ నిర్లక్ష్యంగా కూర్చుంది.ఈ ముచ్చటను ఎవడో ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టేసరికి అది కాస్త ఫుల్ వైరల్ అయింది. "స్టేషన్‌కు వచ్చే



జనాలతో వ్యవహరించే తీరిదేనా? నౌకరి చేస్తున్నావా.. లేక నవాబుగిరి చేస్తున్నావా?" అంటూ జనాలు నెత్తింట్లో ఈడ్చి ఈడ్చి కొట్టినంత పని చేసింర్రు.కొమ్ములు విరిచిన సార్లు: ఈ పంచాయితీ పెద్దదై అధికారుల వరకు పోయింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, క్రమశిక్షణ లేకపోవడంతో ఆ పోలీసమ్మను సస్పెండ్ చేస్తూ జిల్లా అధికారులు ఆర్డర్ పాస్ చేసింర్రు. అంతేకాదు, శాఖాపరమైన చర్యలు కూడా మొదలుపెట్టారు. "జనాలతోటి మర్యాదగా ఉండాలే.. ఇట్లాంటి ఇగారాలు చూపిస్తే కఠిన చర్యలు తప్పవు" అని అధికారులు గట్టిగానే హెచ్చరించింర్రు. మొత్తానికి పోలీసమ్మ పొగరు కాస్తా ఒక్క ఫొటోతోటి అట్టడుగుకు పడిపోయింది!





## స్విమ్ చేస్తూ .. నటాషా ట్రీట్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** నటాషా స్టాంకోవిక్ తాజాగా స్విమ్‌సూట్ ఫోటోలు ఫ్యాన్స్‌ని ఆకట్టు కుంటున్నాయి



## షార్ట్ డ్రెస్‌లో..

### ఐశ్వర్య మీనన్ అందాలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** హీరోయిన్ ఐశ్వర్య మీనన్ తాజాగా ఇలా షార్ట్ డ్రెస్‌లో తన అందాలు ఆరబోస్తూ ఫొటోలకు ఫోజులిచ్చింది.



## అందాల దోబూచులాట..

## దిశా పటాని మెరుపులు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** బాలీవుడ్ భామ దిశా పటాని తాజాగా తన అందాలని దోబూచులాడిస్తూ ఇలా సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది.



## ఉఫ్.. యురేకా అనిపిస్తున్న యుక్తి తరేజా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** తెలుగులో రంగబలి సినిమాతో ఎంట్రీ ఇచ్చిన యుక్తి తరేజా సోషల్ మీడియాలో ఇలా హాట్ హాట్ ఫొటోలతో అదరగొడుతుంది



## మూడు సినిమాలను ఒకేసారి మేనేజ్ చేయనున్న మహేష్.. ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం 'వారణాసి' చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో ఆయన బిజీగా ఉన్నారు. ఇక మహేష్ బాబు, సత్యదేవ్ హీరోగా వెంకటేష్ మహా దర్శకత్వంలో తెరకెక్కిన 'రావు బహదూర్' చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జూలై 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా చూసిన మహేష్, సోషల్ మీడియా వేదికగా మూవీపై ప్రశంసలు కురిపించగా ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. అలాగే సినిమా విడుదలకు ముందు 'రావు బహదూర్' ప్రమోషన్లలో భాగంగా ఒకటి లేదా రెండు ఇంటర్వ్యూలలో కూడా మహేష్ పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో ఒకవైపు 'వారణాసి' షూటింగ్, మరోవైపు 'శ్రీనివాస మంగాపురం' ప్రీ రిలీజ్ ఈవెంట్, అలాగే 'రావు బహదూర్' ప్రమోషన్లతో మహేష్ బాబు ఏకకాలంలో మూడు సినిమాల పనులతో బిజీగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తతో ఆయన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

## నలుగురు పిల్లల తల్లి కోసం సెల్ టవర్ ఎక్కిన మొగోడు.. ప్రేమంటే ఇదేరా భాయ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** ముంబై నగరంలో ఒక వింత లవ్ స్టోరీ వెలుగు చూసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన చందన్ (30) అనే పోరడు.. తనకంటే 20 ఏళ్లు పెద్దదైన 50 ఏళ్ల ప్రియురాలి కోసం ఏకంగా 200 అడుగుల కరెంట్ టవర్ ఎక్కి పెద్ద రచ్చనే చేశాడు. ఈ ముసలి ప్రేమికుడి ఫోన్ కాల్స్ ఆ లవర్ గారు ఎత్తడం లేదట. దాంతో కోపమొచ్చి యూపీ వచ్చి ముంబైకి రైలెక్కిండు. రావడం రావడమే టవర్ ఎక్కి, తానే స్వయంగా పోలీసులకు ఫోన్ కొట్టిండు. "నా లవర్‌తో మాట్లాడకపోతే ఇక్కడి నుండే దూకి



సచ్చిపోతా" అని బెదిరింపులు షురూ చేసిండు. పాపం ఆమెకు ఇప్పటికే నలుగురు పిల్లలు కూడా ఉన్నారు! పెట్టిన బేడీలు: టవర్ కింద జనాలు, పోలీసులు జమైపోయి.. "నువ్వు కిందికి రా నాయనా.. నీ లవర్‌ను పిలిపిస్తాం" అని నచ్చజెప్పడంతో ఆ చందన్ గాడు మెల్లగా కిందికి దిగిండు. దిగి దిగడంతోనే పోలీసులు వాడిని గింతకూడా ఆలస్యం చేయకుండా అరెస్ట్ చేసి లోపల పడేసింర్రు. ప్రస్తుతం ఈ టవర్ పంచాయితీ వీడియో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. ఇది చూసిన జనాలు.. "నలుగురు పిల్లల తల్లితోటి ఈ లవ్ లోలాట ఏందిరా నీకు?" అని నవ్వుకుంటూ, "ఇట్లాంటి తిక్కలోళ్లను కాపాడకుండా అట్లనే వదిలేయాల్సింది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి ప్రేమ గుడ్డిదంటారు కానీ.. ఇంత ముసలిదై టవర్ ఎక్కిస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు!



## ఏందిరయ్యా ఇది.. టాయిలెట్ కూసాని, యూరినల్ కుండిల గ్లాస్ల జ్యూసా? ఛీఛీ పాడగాను!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** ముచ్చటేందంటే: తైవాన్‌లో 'మోడరన్ టాయిలెట్ రెస్టారెంట్' అని ఒక వింత హోటల్ నడుస్తోంది. టాయిలెట్ అంటేనే అసిహ్యించుకునేటోళ్లకు, అదే కాన్సెప్ట్‌తో కోట్లు సంపాదిస్తున్నాడు ఎరిక్ వాంగ్ అనే బ్యాంక్ నౌకరి వదిలేసిన పోరడు.

ఒకరోజు టాయిలెట్‌లో కూర్చొని కార్టూన్ బుక్ చదువుతుంటే, అందులో బొమ్మ మలంతో ఆడుకోవడం చూసి ఈయనగారికి ఈ 'కక్కస్' బుద్ధి పుట్టింది.ముందైతే ఉద్యోగం చేస్తూనే కమోడ్ ఆకారపు కప్పులల్ల చాక్లెట్ ఐస్క్రీమ్ పెట్టి అమ్మిండు. అది కాస్తా రోజుకు వెయ్యికి పైగా అమ్ముడుపోయి హిట్టయింది.దాంతో ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకొని 2004ల పెద్ద రెస్టారెంట్ పెట్టేసిండు. ఇక్కడ కుర్చీలు ఉండవు.. అన్నీ వెస్ట్రన్ టాయిలెట్ సీట్లే! కూరలు, అన్నం చిన్న కమోడ్లల్ల పెడతారు, జ్యూస్‌లేమో ఉచ్చలు పోసే యూరినల్ గ్లాసులల్ల ఇస్తారు. సూప్లేమో వాష్ బేసిన్లల్ల పోసి తెస్తారు. "మేము తిండి ఒక్కటే కాదురా భాయ్.. నవ్వును, గమ్మత్తైన అనుభూతిని అమ్ముతున్నాం" అని ఓనరు చెప్తున్నాడు. జనాలు కూడా ఈ వింతను చూడడానికి ఎగబడుతున్నారు.

## రవితేజ 'ఇరుముడి' నుంచి క్రేజీ అప్‌డేట్..

## జూన్ 29న ఫస్ట్ సింగిల్ రిలీజ్!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 27:** ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో మాస్ మహారాజా రవితేజ ఉన్నారు. ఎలాగైనా భారీ కంబ్యాక్ హిట్ అందుకోవాలనే పట్టుదలతో ఆయన తన లేటెస్ట్ మూవీ 'ఇరుముడి' కోసం శ్రమిస్తున్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో ఫ్యామిలీ, ఎమోషనల్ అండ్ డివోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది.

ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఆగస్టు 21న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.రిలీజ్ డేట్ దగ్గర పడు తుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. 'ఇరుముడి కట్టు' అని సాగే ఈ మొదటి పాటను జూన్ 29న ఉదయం 11:07 గంటలకు విడుదల చేయబోతున్నట్లు వారు. ఈ సందర్భంగా రవితేజ అయ్యప్ప స్వామి మాలలో పూజ చేస్తున్న పోస్టర్‌ను షేర్ చేశారు. రవితేజను ఇలాంటి సరికొత్త భక్తిరస పాత్రలో చూడటం ఫ్యాన్స్‌కు విపరీతమైన ఆసక్తి రేకెత్తిస్తోంది.ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## నువ్వేం మగాడివిరా..

### కడుపులోని బిడ్డకు డీఎన్ఐ టెస్ట్ అంట.. !

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 27:** దునియా ఎక్కడికో పోతుంటే.. కొందరి బుద్ధులు మాత్రం ఇంకా అథఃపాతాళంలోనే ఉన్నారు. దానికి నిదర్శనమే మెదక్ జిల్లా గడిపెద్దపూర్‌లో జరిగిన ఘోరం.ఐదు నెలల గర్భిణి అయిన భార్య సుస్మితపై భర్త అభిలాష్, అత్త శశిరేఖలకు లేనిపోని అనుమానం పుట్టుకొచ్చింది. వీళ్ల తెలివి తెల్లార.. పుట్టబోయే బిడ్డకు డీఎన్ఐ టెస్ట్" చేయించుకుంటూ ఆ పిల్లను రోజు రాచిరంపాన పెట్టారు. ఆ టార్చర్ భరించలేక, మనస్తాపంతో సుస్మిత ఉరేసుకుని కడుపులోని పాపతో సహా



ప్రాణాలు వదిలింది. అనుమానానికి మందు లేదు కానీ, ఇలాంటి ముదుర్లకు పోలీస్ స్టేషన్‌లో ట్రీట్‌మెంట్ గట్టిగానే ఉంటుంది. తల్లి ఫిర్యాదుతో మొగుడిని, అత్తను లోపలికి తోసేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. సైన్స్ పెరిగింది కానీ, ఈ నెత్తి లేనోళ్ల విచక్షణ మాత్రం పెరగలేదు. అనుమానంతో బంధాలను కాకుండా, చేతులారా జైలు జీవితాన్ని కొనితెచ్చుకున్నారు!

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396